# పులిమేడులో వాహనాలు అనుమతించం

కొచ్చి: గత సీజన్‌లో తొక్కిసలాట జరిగి 102 మంది ప్రాణాలు కోల్పోయిన పులిమేడు ప్రాంతంలో వాహనాలను అనుమతించేది లేదని కేరళ హైకోర్టు స్పష్టంచేసింది. నాలుగో మైలు రాయి నుంచి పులిమేడు వరకు వాహన రద్దీని అనుమతించేది లేదన్న తమ జులై 6వ తేదీ నాటి ఉత్తర్వులే కొనసాగుతాయని బుధవారం జస్టిస్ రాధాకృష్ణన్, జస్టిస్ రవికుమార్‌ల ధర్మాసనం స్పష్టంచేసింది. పులిమేడు నుంచి వాహనాలను అనుమతించాలంటూ అయ్యప్ప సేవా సమాజం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. కోర్టు ఈ నిర్ణయం వెలువరించింది. పులిమేడుకు అవసరమున్నన్ని బస్సులు నడుపుతామన్న కేరళ రోడ్డు రవాణా సంస్థ అభ్యర్థనను కూడా కోర్టు తోసిపుచ్చింది.